# సమర్థుడు

చలపతి ఉద్యోగం పోయిందని తెలిసినప్పుడు వాళ్ళ ఆఫీసులో అంతా బాధపడ్డారు. నిజానికి అతని ఉద్యోగం ఊడిందని కాదు. అతని మీద అభిమానం ఉండి కూడ కాదు. అందుకు కారణం—— చలపతి అందరికి అంతో యింతో బాకీ పడటమే. అతనికి యిచ్చిన అప్పులుపోయాయని అందరూ విచారించారు.

నిజానికి చలపతి ఎవరి అప్పుని తీర్చ లేదు. అతని వెనుక మూట బెట్టింది ఒక పూచిక పుల్లలేదు. ఉన్న కాస్త ఉద్యోగం పోయింది. అలాంటి వాణ్ని పట్టుకొని—— 'నా మాటకి ఏమంటావ్?' అనిఎవరూ కలదీయలేరు. మనిషిలో ఏదో మూల చోటు చేసుకున్న మానవత్వం పెద్దాళ్ని పట్టుకొని మాట్లాడ నివ్వదు. 'సానుభూతి' అనే తెరలు అడ్డుగా ఉంచుతుంది.

"వెధవ. నిలపుకోలేకపోయాడు. తాగి తందానాలాడేడు, ఉద్యోగం ఊడింది.... ఇప్పుడు అడుక్కు తింటాడు." అన్నారు, ఉక్రోషం పట్టలేని కొందరు.

మిగిలిన వాళ్లు తిట్టకపోయినా, యేదో రూపంగా వాళ్ళ కసి తీర్చుకున్నారు. అది సహజం. అప్పులిచ్చారు గనుక వాళ్ళకా అధికారం ఉంది అప్పులు తీర్చలేనిస్థితిలో ఉన్నాడు గనుక ఎవరేమన్నా తనలో మిగిలివున్న అభిమానం కొంచెం తూట్లు పడుతున్నా, పల్లెత్తు మాటఅనలేకపోయాడు చలపతి.

మినిస్టరు గారి బావ మరిది బంధువుకి కావలసిన ఉద్యోగం కాకుండా చేశాడని గాని, టెండరు పెట్టి స్వర్గాన్ని తయారు చేసే కాంట్రక్టరు బిల్లు తిరగ్గొట్టాడనిగాని. ఉన్నతాధికారిని ఎదిరించాడనిగాని చల

త్రిశాంక్

పతిని ఉద్యోగం నుంచి తొలిగించలేదు. అతని ప్రవర్తనే ముఖ్యకారణంఅని చెప్ప వచ్చు. రెండేళ్ళ క్రిందటి చలపతి నడవడికి యిప్పటి ప్రవర్తనకు ఎంతో భేదం వుంది. అతను నైతికంగా దిగజారి పోయాడు.

ఆ రోజుల్లో-చలపతిలా ఆఫీసుకి ఠంచన్‌గా టైంకి వచ్చే గుమాస్తా లేడనేఅంతా అనుకునేవారు అతను రూల్సన్నీ రుక్కు-పట్టాడని భయపడేవారు,ఆఫీసులో అందరూ అతన్ని అభిమానించేవారు. గౌరవించే

యంలో అన్యాయం చేయలేదు. కానీ 'పైవాడు' అతనికి అన్యాయం చేశాడు. అతని జీవనజ్యోతిని నిర్దాక్షిణ్యంగా ఆర్పి. అతని కన్నీళ్లు చూసి నవ్వుకున్నాడు.

చలపతి భార్య - తన ప్రతిబింబాన్ని యిస్తానని అతన్ని ఊరించింది. యివ్వకుండానే ఆమె కన్నుమూసింది. తర్వాత- అతను పిచ్చివాడై పోయాడు

చలపతి తన భార్యను మరిచిపోలేక పోయాడు మరచిపోవటానికి కాలం సాయం చేయలేదు కాలకూటంలాంటి

---

రాబందులు ప్రాణంలేని జంతువులనూ, మనుష్యులనూ మాత్రమే తింటాయి. ప్రాణంతో వున్నవారిని చడీచప్పుడు లేకుండా పీక్కు-తినే వారిని ఏమనాలీ?

---

వారు. అతను పనిలో చాలా ఖచ్చితంగా ఉండేవాడు. అతను రాసిన ఉత్తరాల మీద ఆఫీసరు గుడ్డిగా సంతకాలు పెట్టేవాడు. అతని మీద ఆఫీసరు కెంతో నమ్మకం. అలాంటి చనువును ఆసరా చేసుకొని ఆఫీసర్ని ఎన్నడూ మోసంచేయలేదు. డబ్బుకి కక్కుర్తిపడి ఆఫీసు ఫైళ్ళను మురికి కాగితాలతో కలుషితం చేయలేదు. అమాయకుల కాగితాలకి అన్యాయం చేయలేదు పై ఆఫీసర్ల అడుగులకు మడుగులొత్తి ప్రమోషన్ యిమ్మని కాని పనులు చేయలేదు.

చలపతి ఎప్పుడూ ఎవరికి యే విష

'మందు' పనిచేసింది. ఆమెను మరిచిపోవటానికి అనేక సార్లు త్రాగాడు. ఆమె గుర్తు వచ్చినప్పుడల్లా త్రాగాడు. ఆమె అతని స్మృతిపథం నుండి తొలగిపోలేదు. అతను తాగటం మానలేదు. పైగా నా అనుకునే వాళ్ళు ఎవరూ అతనికి దగ్గరలో లేరు మరెవరూ అతన్ని ఉద్ధరించాలని 'తాగొద్దని' బుద్ధి చెప్పలేదు.

తాగని రోజులు—తాగిన చలపతిని చూసి నవ్వుకుంటూ దొర్లిపోసాగాయి తాగిన చలపతి—తాగని రోజులు వెక్కి-వెళ్ళిపోతున్నాయని గమనించలేక

పోయాడు. చలపతి రోజూ తాగేవాడు మామూలుగా కాదు, గుండెలనిండా తాగే వాడు. ఇష్టంలేకుంటే ఆఫీసులో ఎగ్గొట్టి బారులో గడిపేవాడు, ఇష్టంఉంటే తాగి ఆఫీసుకి వచ్చేవాడు. ఒక్కొసారి ఒక్కో రకంగా ప్రవర్తించేవాడు. అందిన ప్రతి చోటా అప్పులుచేశాడు. ఆఫీసులో ప్యూను మొదలుబయటకాబూలీవాడి వరకుఅప్పులు అడిగాడు. అప్పుల పతిగా మారిపోయాడు. ఒకప్పుడు అంతా నెత్తిన పెట్టుకొని పూజించే చలపతి-అందరి దృష్టిలో దౌర్భాగ్యుడుగా మిగిలిపోయాడు.

ఎంతోమంది ఆఫీసరుతో మొరపెట్టు కున్నారు —'చలపతి తాగొచ్చి అల్లరిపెడు తున్నాడని' ఆఫీసరికి సహనం హెచ్చు కాకుంటేచలపతిఉద్యోగంఅప్పుడేపోయేది. మొదట్లో మాటలతో చలపతికి బుద్ధిచెప్ప బోయాడు. అతను వినలేదు తర్వాత— ఛార్జిషీట్లతో బెదరించబోయాడు. అతను నసేమిరా అన్నాడు ఆఫీసరికి ఆగ్రహం కలిగింది. అతని ఆగ్రహానికి ఆఫీసులో పనిచేసే టైపిస్టు సావిత్రి కంప్లయింట్ జతయింది

'సార్! ఆ చలపతిని జాబ్‌నుండి తీసేస్తారా? .. లేక నన్ను రిజైన్ చేయ మంటారా? .. తాగొచ్చి అతనిష్టం వచ్చి నట్లు వాగుతున్నాడు... ఛీ ఛీ....ఇది ఆఫీసేనా?'' సావిత్రి మీద ఆఫీసరికి బోలె డంత ప్రేమ ఉంది. ఆమె కడిగిన ముత్యంలా మెరిసిపోతూ ఉంటుంది ఆ అందమైన అమ్మాయి కోపం చూడలేక పోయాడు ఆఫీసరు.

సావిత్రి తెల్లని చెక్కిళ్లు ఎర్రబడ్డాయి. ఆమె కళ్లు వర్షించాయి. ఆమె పెదవులు వణికాయి. ఆఫీసరు బాధ పడిపోయాడు. వెంటనే అతని పై అధికారులకు చలపతి మీద నాలుగురకాలుల కంప్లయింట్ రాశాడు వారం తిరిగేసరికి చలపతిని ఉద్యోగం నుండి తీసివేసినట్లు ఆర్డర్లు వచ్చాయి.

సావిత్రి గుండెలనిండా గాలి పీల్చు కుంది.

ఆఫీసరు గుండెలనిండా తృప్తి నింపు కున్నాడు.

చలపతికి అప్పులిచ్చిన వాళ్ళంతా గుండెలనిండా భయం పెంచుకున్నారు.

తన ఇల్లాల్ని మరిచిపోలేక చలపతి ఆ రోజు కూడ గుండెలనిండా తాగాడు.

* * *

చలపతికి రావలసిన డబ్బు లెక్కలు చూసి, ఆఫీసు వాళ్ళు ఒరం రోజుల్లో అందించారు. అందిన డబ్బును-అప్పుల నిష్పత్తిలో పంచుకు తీసుకున్నారు అప్పు లిచ్చిన వాళ్ళంతా చెప్పాలంటే, ఓరకంగా రాబందులే నమనుమనిపిస్తుంది అవివచ్చిన వాటినే పీక్కు తిన్నాయి, ఇది మిగిలింది' అనుకోవటానికి చలపతి చేతిలో ఏమీ మిగల్లేదు. మిగుల్చుకోవాలనుకున్నా— 'మిగిలిన బాకీ మాట ఏమంటావ్?' అని పిలదీసి బెదిరిస్తారని భయపడిపోయాడు.



బాకీలు పూర్తిగా ముట్టినవాళ్లు చలపతిని మెచ్చుకున్నారు. అసలు అప్పే తీరని వాళ్ళు డిక్షనరీలో లేని పెద్ద పెద్ద మాటలతో శపించారు

సాయంత్రం నాలుగయింది. ఆఫీసులో కురుక్షేత్రం చల్లబడింది. చలపతి మనసు ఆవేదనతో బరువయిపోయింది. తనకూ ఆఫీసుకీ సంబంధం తీరిపోయింది. తనకూ జీవితానికి బంధం ఉండిపోయింది రెండేళ్ళ క్రిందట తనకు ఆఫీసులో ఉన్న స్థానాన్ని తలచుకొని కళ్ళు తుడుచుకున్నాడు. ఆఫీసులో ప్రతి మనిషి, ప్రతి సీటూ, ప్రతిఫైలూ, ప్రతిరూలూ తనకింకా గుర్తున్నాయి అవి మస్తిష్కంలో రంగు చిత్రాల్లా కనిపించాయి. తన జీవితంలో ముత్యాలన్నీ జారిపోయాయి తనలో మిగిలి ఉంది— బండరాయిలాంటిగుండె. అవి బద్దలయితేగాని తను జీవితం నుండి విముక్తి పొందలేడు.

కన్నీరు నిండిన కళ్ళతో బరువెక్కిన మనసుతో-అట్టడుగున పడిన అభిమానం వరదలా పొంగగా కొన్నిక్షణాలు చలపతి ఆఫీసు అంతటినీ కలయజూశాడు. బరువుగా కాళ్ళీడ్చుకుంటూ బయటకు నడిచాడు.

"చలపతీ!...."

అది హెడ్ క్లార్కు నరసింహం గొంతు

చలపతి వెనక్కి తిరిగాడు

నరసింహం గడ్డంకింద రెండుచేతులు పెట్టి ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

చలపతి నరసింహానికి కూడ బాకీ ఉన్నాడు. అంతో ఇంతో అతనికి గుర్తు లేదు గుర్తున్నదల్లా—నరసింహం అంద ఏలా బాకీ యిమ్మని ఎప్పుడూ తనను ఇబ్బంది పెట్టలేదు. అందరిలా అతను రాబందు కాలేదు రాక్షసుడూ కాలేదు.

"చలపతీ! ..."

నరసింహం మరోసారి పిలిచాడు. ఆ పిలుపులో మార్దవంలేదు. తప్పు చేసి పారి పోతున్న వాణ్ణి పట్టుకొని దండిస్తున్న అ కారం ఉంది.

మరి కాసేపట్లో—నరసింహంలో బడ బానలం ప్రజ్వలవుతుంది. డబ్బంటే ఎవ రికి చేదు? అది—ఏదో రోజున మనిషిలో దాగిఉన్న నిజరూపాన్ని పైకితీసి అంద మైన బొమ్మలా చూపిస్తుంది. చలపతిలో ఎన్నో ఆలోచనలు మెదిలాయి.

"క్షమించండి సార్! మీకు యివ్వ వలసింది...." చెప్పబోయే సమాధానం క్షమాపణలతో ప్రారంభించాడు. చలపతి ఆ సమయంలో తాగిలేడు. ఎందుకో అత నికి తాగాలనిపించలేదు.

"అందుకోసం కాదోయ్ నిన్ను పిలిచింది అలా కూర్చో" బాధపడే వారి సూరడిం చడంలో నరసింహానికున్న నేర్పు మరెవ రికీ లేదు అతను అతిశాంతంగా మాట్లాడ తాడు. ఎదుటివాడి మనసులో 'నెమ్మది' వెల్లువలా ప్రవహిస్తుంది.

నరసింహం లాంటి మంచి వాణ్ని తప్పుగా అంచనా వేసుకున్న చలపతిసిగ్గు పడిపోయాడు. నరసింహం వేపు చూడ లేకపోయాడు. మౌనంగా కూర్చున్నాడు.

"చూడు చలపతీ! ప్రతి మనిషి జీవి తంలో రాజీపడక తప్పదు. ఏదో జరిగి పోయిందని ఎప్పుడూ విచారించేకంటె ఏదైనా మళ్ళా పోతుందని భయపడటం మంచి వాళ్ళ లక్షణం....ఈ రెండేళ్ళలో ఎన్నోసార్లు తాగావు. మనసుపాడు చేసు కున్నావు ఎవర్నీ లెక్కచేయక నీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించావు. కానీ, నీఇల్లాలు తిరిగి వచ్చిందా?....లేదు....తిరిగి రాదు.

"చనిపోయే ప్రతివ్యక్తికి ఎంతోమంది ఆత్మీయులుంటారు. మమకారం వీడలేక వాళ్ళంతా నీలాగే మనసులు పాడు చేసు కుంటే. ఈ లోకం ఓ పిచ్చాసుపత్రిగా మారిపోదూ?....చలపతీ! ఒకప్పుడు నీ లాంటి మంచివాడు ఈ ఆఫీసులో లేడని అంతా నెత్తిమీద పెట్టుకున్నారు. ఇప్పుడు నీలాంటి తాగుబోతు మరొకరుండరని ఛీదరించుకుంటున్నారు. వాళ్ళ బాకీలు పూర్తిగా తీరలేదని నీ మీద కసి పెంచు కుంటున్నారు నాకు చాల బాధగా ఉంది. నీలాంటి మంచివాళ్ళ జీవితాలు చివరిలో ఎందుకిలా మారిపోతాయో అర్థం కాదు." నరసింహం కనుకొలకుల్లో నీరు విలి చింది.




చలపతి మాట్లాడలేదు. ఓ శుష్క-హాసం అతని పెదవుల మీద మెరిసింది. తన ఇల్లాలు గుర్తుకు రాగానే చలపతి మనసు కలుకుమంది. అతనికి జీవితంతో రాజీ పడాలనే ధ్యాసాలేదు బ్రతికి బాగు పడాలనే ఆశా లేదు.

"పోన్లే చలపతీ! జరిగిందేదో జరిగింది... మీ ఊరు వెళ్ళిపోతున్నావా?.... అవును. మీ అమ్మ ఉంది కదూ?...."

చలపతిని బాధ పెట్టడం యిష్టం లేక సంభాషణ మార్చి వేశాడు నరసింహం.

"ఉంది సార్.....టిక్కెట్ తన్నే ముందు ఓసారి మా అమ్మను చూడాలని ఉంది. ఊరు వెళ్ళాలనీ ఉంది. కానీ...."

"అర్థం అయింది. నీ దగ్గర ఒకపైసా కూడా లేదు. అయిదు వందలమైళ్లు వెళ్ళాలంటే కనీసంచేతిలో వందరూపాయలైనా ఉండాలి! అవునా?....ఆ విషయం నాకు విడిచి పెట్టు-ఆరేళ్ళుగా అందరితో కలిసి నువ్వు ఆఫీసులో పనిచేశావు. నీతో కలిసి పనిచేసిన వాళ్ళంతా తప్పకుండా సహాయం చేస్తారు."

"సార్! నా లాంటి దౌర్భాగ్యుడికి ఎవరూ సహాయం చేయరు. మీరు శ్రమ తీసుకోవడం నాకిష్టం లేదు."

"ఇది శ్రమకాదు, చలపతీ! నీకు ఏ రకంగానైనా సహాయం చేయగలిగితే నాకెంతో తృప్తిగా వుంటుంది. నువ్వు కాదనకు. రేపు ఆఫీసుకిరా." నరసింహం అభయం యిచ్చాడు.

చలపతి జీవితంలో మిగిలి పోయింది ఒకటే. అది—తన తల్లిని చూడాలనే కోరిక. కానీ, ఎలా?.... నరసింహం తన మనసులో బాధను గుర్తించాడు. మని షిగా చేతనైన సహాయంచేస్తానని అంటు న్నాడు. తనంటే నరసింహానికెందుకీ అభి మానం? అతను కూడా మిగిలిన వాళ్ళలా పట్టనట్లు ఊరుకోవచ్చుగా? ఒక మనిషి మీద మరో మనిషికి సానుభూతికాబోలు.

చలపతి నరసింహం వ్యక్తిత్వానికి జోహార్లు అర్పించకుండా ఉండలేక పోయాడు. నిజానికి అలాంటి సహాయాన్ని తనుకోరుకోవడంలేదు. కానీ, నరసింహం మాటను కాదనలేకపోయాడు.

* * *

నరసింహం పెద్ద మనిషి. అతని పెద వుల మీద చిరునవ్వు కనిపిస్తుంది. మాటల్లో నెమ్మది వినిపిస్తుంది. అతను ఏ పని చేసినా ఓ పద్ధతిలో చేస్తాడనే ప్రతీతి ఉంది. అతనిపై ఆ ఆఫీసులో వాళ్ళందరికీ ఓ నమ్మకం వుంది. అతనికి తన చేతి కింద పనిచేసే గుమాస్తాల అభిమానం ఉంది. పై అధికారుల ఆదరణ ఉంది. బంట్రోతుల వినయం ఉంది. అతన్ని గౌరవించలేని మనిషంటూ ఎవరూలేరు.

అంతటి నరసింహం శ్రమ తీసు కుంటే యెవరు కాదనగలరు.

"మనతో ఆరేళ్ళుగా కలిసి పని చేసిన చలపతి చెడిపోయాడు. ఉద్యోగం ఊడింది.... 'అయ్యో! మనతో పనిచేసే వాడు తాగి చెడిపోతున్నాడే' అని మనలో ఎవరు మందలించినా అతని ఉద్యోగం ఊడేదికాదు.... మీ బాకీలు పోయేవికావు.

"జరగవలసిందేదో జరిగిపోయింది.... ఇంతకూ మీకు చెప్పేదేమిటంటే, మనం చందాలు ఎత్తుకొని చలపతికి సహాయం చేయాలి. ఎందుకంటారా?....చచ్చేముందు తన తల్లిని చూడాలనిపించింది చలపతికి. ఆమెను చూడాలంటే, అతను ఐదువందల మైళ్ళు పోవాలి. మనం కాదంటే అతను మన కళ్ళముందే కళ్ళు మూస్తాడు అతను మీకు చాలా నెలల నుండి వడ్డీలు ఇవ్వటం లేదని నాకు తెలిసింది. మరొకనెల ఇవ్వ లేదనుకొని ఎవరికి తోచింది వారు చలపతి కిచ్చి సహాయ పడతారని ఆశిస్తున్నాను.... ఏమంటారు" నరసింహం ఓ చిన్న ఉప న్యాసం యిచ్చాడు. ఆఫీసులో పనిచేసే అందర్నీ సమావేశ పరిచి.

ఎవరూ మాట్లాడలేదు. మనసులో చలపతిని తిట్టుకున్నారు. శపించారు. అతను చచ్చిపుంటే బావుణ్ణనుకున్నారు. నరసింహం మాటను ఎవరూ కాదనలేదు. కాదనే ధైర్యం ఎవరికీలేదు. నరసింహం చలపతికి చేస్తున్న సహాయానికి అభివంద నలు తెలిపారు.

నరసింహం లిస్టొకటి తయారుచేశాడు. అతను తన పేరు మీద అయిదు రూపా యలు రాశాడు. ఆ అంకెకు దగ్గరలో

మిగిలిన వాళ్ళు కూడా రాశారు. ఆఫీసరు, సావిత్రి.... గుమాస్తాలు.... బంట్రోతులు అంతా కంట్రిబ్యూట్ చేశారు. వెంటనే డబ్బొయిచ్చారు. చలపతికి అంత పెద్ద సహాయం లభించినందుకు నరసింహం చాలా సంతోషించాడు.

"చలపతీ! ఈ ఆఫీసు వాళ్ళెవరూ నీకు సహాయపడరనకున్నావు. కానీ, అంతా సహాయం చేశారు, రెండువందల పైగా యిచ్చారు. నువ్వదృష్టవంతుడవు."ఆఫీసు మేయిన్ గేటు దగ్గర తనకోసం యెదురు చూస్తున్న చలపతి భుజం మీద చెయ్యి వేశాడు నరసింహం.

చలపతి కళ్ళలో కృతజ్ఞతాభావం మెరిసింది. ఆఫీసు వాళ్ళంతా తనమీద సానుభూతి చూపించారనికాదు. నరసింహం లాంటి ఒక్కరైనా తనను అర్థం చేసుకున్నందుకు.

చాలా మంది చలపతికి నీతిచంద్రిక బోధించారు. కొందరు బుద్ధిగా జీవితాన్ని దిద్దుకోమని హెచ్చరించారు. మరికొందరు చిన్నచిన్న విసుర్లతో హేళన చేశారు. వాటిలో నిజం లేకపోలేదని గ్రహించిన చలపతి మౌనంగా ఉండిపోయాడు.

నరసింహంకు దగ్గరలో నిల్చున్న శర్మ ఓ పెద్ద పట్టు వేశాడు. ఆ పట్టుకి పొట్టలు చెక్కలయ్యేలా గుమస్తారాయుళ్లు గొల్లున నవ్వేరు.

"సార్, ఇప్పుడే చలపతికి డబ్బివ్వకండి ...పెద్ద మొత్తం కదూ-ఓ పెద్ద 'పట్టు' పట్టేస్తాడు. రోడ్లన్నీ సర్వే చేస్తాడు. మళ్ళీ మనం చందా లెత్తుకోవాలి స్టేషన్‌కి వెళ్ళేముందు. డబ్బివ్వండి."

చలపతి తల అవమానంతో వాలిపోయింది. కొన్ని క్షణాలు ఎవరిని చూళ్లేకపోయాడు.

• • •

"ఓ చలపతీ?....సరిగ్గా ఎనిమిది గంటలకే వచ్చావే" గేటు తోసుకుని లోపలికి వచ్చిన చలపతిని చూసి, చదువుతున్న

## బెడ్ టైం థెఫ్ట్

● "దొంగ....దొంగ" పోలీస్ ఇన్స్పెక్టర్ అందుకొన్న రిసీవరులో వినిపించింది.
"ఎక్కడ....ఎక్కడ" ఆతృతగా అడిగాడు ఇన్స్పెక్టర్.
"మా యింట్లో...." అవతలి కంఠం జవాబు.
"మీ యింట్లో అంటే సరిగ్గా స్థలం చెప్పండి."
"మా పడగదిలో...."
"అదిసరే.... నేను రావాలంటే ఎలా?"
"మీ సిబ్బందితో రండి."

గవద్గీతను ప్రక్కకు పెడుతూ—నర
సింహం పలకరించాడు.

"మరో గంటలో ట్రెయినొస్తుంది
సార్...."జీవితంలో ఓ కొత్తధ్యాయం
ప్రారంభించాలని ఉబలాటపడుతున్నాడు
చలపతి. ఓ కొత్త గమ్యాన్ని చేరుకోవా
లని కూడ ఆశపడుతున్నాడు

"అవునవును....తొమ్మిది గంటలకే
కదూ రైలొస్తుంది. అలా కూర్చో చల
పతీ! ఇప్పుడే వస్తాను" అంటూ గదిలోకి
వెళ్ళిపోయాడు నరసింహం.

లోపలకు వెళ్ళిన నరసింహం అయిదు
నిమిషాల్లో తిరిగొచ్చి చలపతి చేతిలో
అయిదు రూపాయల కాగితం ఉంచాడు.

చలపతి ఆశ్చర్యపోయాడు.

"సార్....!"

నరసింహం స్వామీ చిన్మయానందలా
ప్రశాంతంగా నవ్వేడు. ఆ నవ్వు చీకటిలో
కలిసిపోయి చలపతికి సరిగ్గా కనిపించలేదు.

"చలపతీ! నీకు శ్రమ కలిగించి నిన్ను
బాధపెట్టాలనిపించలేదు. నేనే శ్రమ తీసు
కున్నాను. అందరిదగ్గర చందాలు వసూలు
చేశాను. నా బాకీ జమా చేసుకున్నాను.
అంతే!....నేనూ మనిషినే చలపతీ! నేనూ
అప్పిచ్చాను."

నరసింహం శ్రమ వెనుక దాగి ఉన్న
అంతరార్థం తెలుసుకున్న చలపతిలో
ఆవేశం కట్టలు తెంచుకుంది.


"నరసింహం! నువ్వు పెద్ద మనిషివి
కావు. మంచి మాటలతో మనుషుల్ని
మోసగించే మరో జాతివాడివి. సాధారణ
వ్యక్తి ఊహకు అందని మరో మనిషివి.
నువ్వు చేసిన మోసం....దగా....అంతా
అందరితో చెప్పి నీ పరువు కడిగేస్తాను"
చలపతి పెద్దగా అరవాలనుకున్నాడు.
కానీ, తనశక్తుడని తెలుసుకునేసరికి
మాటలు పెదవులు దాటలేదు. చేతిలో
అయిదు రూపాయల నోటు రెపరెప
మంటుంటే దానివేపు వింతగా చూశాడు.

"చలపతీ! నువ్వంటే నాకెంతో అభి
మానం. కానీ, ఇంతకంటె ఎక్కువ
సహాయం చేయలేకపోతున్నందుకు విచా
రిస్తున్నాను."

నరసింహం చలపతి కంటికి అనూహ్య
మైన ఓ పెద్ద పిశాచిలా కనిపించాడు.
అతని కళ్ళలో నీలి మంటలు ప్రజ్వరిల్లు
తున్నట్లు, అతని పెదవులపై హాలహలం
అలలమాదిరి పరుగు తీసున్నట్లు కనిపిం
చాయి. ఏళ్ళ తరబడి అతనిమీద తనకున్న
మంచి అభిప్రాయం క్షణంలో మంచులా
కరిగిపోయింది.

రంగులు కరిగిపోయిన కొయ్యబొమ్మను
ఎక్కువసేపు చూడలేకపోయాడు చలపతి.

"థాంక్స్ ఫర్ యువర్ కైండ్
హెల్ప్ సార్" చేతిలో ఉన్న పచ్చ కాగి
తాన్ని గట్టిగా పట్టుకొని, చిన్నగా నవ్వేడు.
ఆ నవ్వులో ఓ పెద్ద భావం లేకపోలేదు.




కాళ్లు కనబడలేదు. అప్పుడే ఆఫీసుకి వస్తున్న నరసింహంకు మాత్రం అందరి మాటలు వినిపించాయి.

“ఏం జరిగింది శర్మా?” అంటూ నరసింహం అందరి మధ్యకు వచ్చాడు. శర్మ చలపతిని చూపించాడు.

“సార్! విన్నానే చెప్పలేదూ! ఈ రాస్కెల్కి ముందుగా డబ్బిస్తే తాగి పర్వే చేస్తాడని. అనుకున్నంత చేశాడు. చూడండి సార్.”

చలపతిని చూడగానే నరసింహం గుండెల్లో దడ ప్రారంభమయింది. తను చేసిన మోసం మూడోవాడికి తెలిసిపోయిందేమో అనే భయం అతనిలో కలిగింది. తనకోసం బతికే మనిషి వేరు. సమాజం కోసం కనిపించే మనిషి వేరు. ఇలాంటి ద్వంద్వాలు ప్రతి మనిషిలో ఉండటంకద్దు.

శర్మ మాటలు-తనను కాపాడుకోవటానికి నరసింహంకి కొత్త ఆలోచన్ని ప్రసాదించాయి.

“నిజమే శర్మా! నేను చాల పెద్దపొరపాటు చేశాను. చెడిపోయిన వాణ్ని బాగుచేయాలనే సదుద్దేశంతో మీకు శ్రమ కలిగించాను.... ఈ ఫూల్ ఇచ్చిన దాన్ని పాడుచేసి మనందరికీ బాధ కలిగించాడు. ఇలాంటి వాడికి ఎవరూ సహాయం చేయొద్దు కాదు, చేయకూడదు ఐయాం సో సారీ....” నరసింహం తన కళ్ళలో ఎన్ని భావాల్నయినా కనబరచగలడు, తన తియ్యటి మాటలతో ఎవవర్నయినా నమ్మించగలడు. అంతా చలపతిని కసిగా తిట్టుకున్నారు

పదకొండు గంటలకు ఫ్యాన్స్— 'చలపతి చనిపోయాడ'నే తాజావార్త ఆఫీసులో అందరికీ చేరవేశారు. ఆ వార్తవిని 'అయ్యో' అని ఎవరూ విచారించలేదు. ఫీడ వదిలిపోయిందనుకున్నారు.

చలపతి చనిపోయాడని తెలియగానే నరసింహంకి ప్రాణం వచ్చినట్లయింది. చలపతి బ్రతికి ఉంటే? తనుచేసిన మోసం ఎవరితోనైనా చెప్పి ఉంటే? తన నిజరూపం బయటపడి ఉంటే? రకరకాలైన ఆలోచనలు నరసింహం తలలో దుమ్ము గాలిలా లేచాయి. *